శరీరము, మనస్సూ సహకరించకపోయినా తన వృత్తి ధర్మం కనుక యధారీతిగా హాస్పిటల్లో అడుగుపెట్టింది లేడీడాక్టర్ క్రాంతి.

నిన్న ఆమె జీవితంలో ఒక భయంకరమైన రోజు. ఆ ప్రమాదంలోంచి బయటపడి, సంవత్సరానికి మొదటిరోజైన నేడులో అడుగుపెట్టినట్టుందామెకు.

ఆ నాలుగు గోడలమధ్యా జరిగిందేమిటో ప్రపంచానికి తెలియదు. తన భర్త డాక్టర్ సురేష్ కి కూడా చెప్పుకోలేని భయంకర ఘటన.


ఆమె లోనికి అడుగుపెట్టడంతోనే నైట్ డ్యూటీ సిస్టర్ "హ్యాపీ న్యూ ఇయర్ డాక్టర్" అంటూ విష్ చేసింది.

డాక్టర్ క్రాంతి చాలా అలసటగా ఉండటంతో, మెల్లిగా రెస్పాండయ్యింది. అలా ఆమె డల్‌గా ఉండటం నర్స్‌కి కొంచెం ఆశ్చర్యమేసినా "డాక్టర్! హ్యాపీ న్యూ ఇయర్ని సెలబ్రేట్ చేసుకునేందుకు ఓ అల్లరిమూక రాత్రంతా ఓ హోటల్లో తాగి, తందనాలాడి తిరిగొస్తుంటే వాళ్ల కారు చెట్టుకు గుద్దేసిందట - ప్రాణాలు పోలేదు. దెబ్బలు మాత్రం గట్టిగా తగిలాయ్. మన డాక్టర్ గారే అందరి గాయాలకూ కుట్లువేసి కట్టుకట్టి వెళ్లారు" చెప్పింది.

డాక్టర్ సురేష్ - క్రాంతి భర్త. అతను సర్జికల్ స్పెషలిస్ట్. భార్యాభర్తలిద్దరూ తమ స్వంత నర్సింగ్‌హోమ్ నడుపుకుంటున్నారు.

డాక్టర్ క్రాంతి పక్క ఊళ్లో ఉంటున్న ఆమె తమ్ముణ్ని, మరదల్నీ చూసిరావడానికెళ్లింది నిన్న. ఈ యాక్సిడెంట్ కేసుల్ని ఆమె భర్త సురేష్ అటెండయ్యాడు.

గవర్నమెంట్ హాస్పిటల్‌కి తీసుకెళ్తే నానా పోలీసు లిటిగేషన్సని, వీళ్లని గుర్తించిన ఎవరో తీసుకొచ్చినట్టూ; వాళ్లే ట్రీట్‌మెంట్ చేయించ



# గర్భ శోకం

జి. నరసింహమూర్తి

నట్టూ నర్స్ చెప్పింది.

లేడీ డాక్టర్ క్రాంతి మెల్లగా వాళ్ల బెడ్స్ దగ్గరకెళ్లింది. వాళ్లను పరీక్షగా చూసింది. ఆమె హృదయం అరక్షణం లయ తప్పింది. నిర్ఘాంత పోయింది.

“సిటీలో బాగా పలుకుబడీ, డబ్బున్నవాళ్ల పిల్లలంట– శుద్ధ రౌడీగ్యాంగు. గూండాగిరి వీళ్ల దంతా - కిడ్నాపులూ, రేప్‌లూ వీళ్లకి మంచినీళ్ల ప్రాయం. ఇలాంటివాళ్లు పెందలాడే ఛస్తే మంచిది. కానీ యెందర్నో చంపితేనే గానీ వీళ్లు చావరు” అంటూ నర్సు తన మనసులో కురకురమంటున్నది కక్కేసింది మొహమాటం లేకుండా!

నలభైలో పడ్డ ఆమె నర్సు జీవితంలో ఇలాంటివి చాలా చూసిందేమో భయపడే రకం కాదామె.

గాయాలు తీవ్రంగా ఉన్నాయి. ఆ నలుగురూ శవాల్లా పడి ఉన్నారు. తొడుక్కున్న బట్టలు చిరిగిపోయాయి. అవి రక్తపు మరకల్తో అట్టలుకట్టుకుపోయాయి. జనవరి కావడంతో వాళ్లు ముడుచుకుపోయారు చలికి.

డాక్టర్ క్రాంతి స్టోర్ రూమ్ నుంచి బెడ్‌షీట్లు తెప్పించి, తానే ఆ నలుగురికీ కప్పింది.

మనిషి జబ్బుకి మందులున్నాయి కానీ మనిషి దుర్బుద్ధికి మందెక్కడుంది?

తాను ఓ డాక్టరేకాదు. ఓ స్త్రీ, ఓ తల్లి. సమాజాన్ని చదవగల స్త్రీ.

* * *

కోట్ల నోట్ల కట్టల్తో కాస్ట్లీగా కట్టిన పోష్ హోటల్ అది. బ్లాక్‌మనీని బడాయికోసం వదిలించుకోవాలనుకునే ఆర్థిక దోపిడీదారుల అందాల నిలయం.

రేపటి కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ, సరికొత్త అశ్లీల నృత్యకార్యక్రమాల్తో ఆ హోటల్ తూగి తుళ్లుతోంది.

ఆ హాలు పక్క మరో గది.

అందులో కాస్ట్లీ ఫోంబెడ్.

దానిపై సృష్టికి ప్రతిరూపమైన ఓ స్త్రీ పునీతమైన పువ్వులా ఉంది.

బయట వికృతంగా మోగుతున్న ఆర్కెస్ట్రా మ్యూజికల్ ఇన్‌స్ట్రుమెంట్స్ సెక్స్ ఉన్మాదుల ఉసురు పోసుకుంటోంది.

ఆమెకు క్లోరోఫామ్‌యిచ్చి కిడ్నాప్ చేసిన ఆ నలుగురు యువకులూ హోటల్ స్టాఫ్ నోట్లో నోట్లుకుక్కారు. ఒంటినిండా కామంనిండాలన్న కోరికతో గొంతుదాకా తాగుతున్నారు.

ఆమెకు తెలివొచ్చి చూసేసరికి అంతా అర్థమయింది. తన చేతిలో సెల్‌వాళ్లే ఎక్కడో విసిరేసి ఉంటారు. తాను బోనులో చిక్కుకుంది. ఈ దేశంలో నిమిషానికి నాలుగురేప్‌లు జరుగుతున్నాయి. ఆ జాబితాలో తనూ చేరిపోవాల్సిందేనా? వాళ్లు సాడిస్టులు, దుర్మార్గులు. అందుకే ఆమె ఓ నిర్ణయానికొచ్చేసింది. తాను ప్రతిఘటిస్తే వాళ్లు తమ పశుబలం ఉపయోగిస్తారు. తమ తప్పు బయటపడకుండా ప్రాణం తీస్తారు. తర్వాత తన శరీరాన్ని ఏమైనా చేయొచ్చు.

బయటపాశ్చాత్య సంగీతం...

ఎవరి రాక్షసానందంలో వాళ్లు...

తనను తాను రక్షించుకోవాలి. మానవ మృగాలకు అమ్మయినా, చెల్లయినా, అక్కయినా ఒక్కటే. తన శీలాన్ని రక్షించుకోవాలి. ఎలా?

ఆమెలో ఒక్కసారిగా తెగింపు రాజుకుంది. తన చీర విప్పేసింది.

"ఎత్తుకొచ్చిన పిట్ట దానికదే బట్టలిప్పేస్తుం ద్రోయ్" అన్నాడు అందులో ఒకడు ఆశ్చర్యంతో ఉబ్బితబ్బిబ్బైపోతూ.

మరొకడు రయ్యిన ముందుకురకడంతో అతని చేయితగిలి టేబుల్‌మీదున్న ఖాళీ లిక్కర్ బాటిల్ కిందపడి భళ్లుమంది.

బయట ఆర్కెస్ట్రా హైపిచ్‌లో వాయిస్తున్నారు కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ..


ఆమె తన జాకెట్‌ని సున్నితంగా తొలగించింది.

వాళ్లు నలుగురూ ఫట్‌నచొక్కాలు చింపు కున్నారు... ఊహించని ఆమె ఆహ్వానానికి పొంగిపోతూ.


బ్రాలో ఆమె... గుండ్రని భుజాలు, వయసు కనిపించని ఆరోగ్యంతోపాటు అందంగా ఆమె వక్షోజాలు.

కొత్త సంవత్సరం సంబరాలపేరున ఆ హొటల్లో సాగుతోంది అశ్లీల యజ్ఞం. అదో చీకటి సామ్రాజ్యం. పెద్దచదువులూ, హోదాలూ ఉన్న స్త్రీ పురుషుల కుటిల సంస్కార తాండవం!

"చాలా రంజుగా ఉందిరా ఈ లైలా... ఇదె వృత్తోగానీ మనకచీకట్లో అలా మాయం చేసి, క్లోరోఫామ్ యిచ్చి కార్లోయెత్తుకొచ్చాం... మనం కిడ్నాప్ చేసిన కేసుల్లో ఇదే కోపరేటివ్‌గా



సుందరయ్య విజ్ఞానకేంద్రం, హైదరాబాద్‌లో జరిగిన 'సింహప్రసాద్' గ్రంథం 'వివాహవేదం' అవిష్కరణోత్సవం. చిత్రంలో డా॥ వేదగిరి రాంబాబు (గ్రంథ సమీక్షకులు), సింహప్రసాద్ (రచయిత), ఎం. గోపాలకృష్ణ ఐఏఎస్ (రిటైర్డ్), మునిపల్లెరాజు (ఆవిష్కర్త), భాస్కరరెడ్డి (హిందూ వరల్డ్ ఎడిటర్), డా॥ పోరంకి దక్షిణామూర్తి.




లొంగిపోతోంది" అంటూ పకపకా నవ్వాడు.

**ఆమె దగ్గరకంటూ వొచ్చి ఒకడు బ్రా లాగెయ్యబోయాడు.**

**అక్కర్లేదు... ఆ పనీ నేనే చేస్తానన్నట్టు కళ్లతో చెప్పి బ్రా హుక్స్ తొలగించి కిందికి జారవిడిచింది.**

నవ్వులూ... అరుపులూ... ఒకరిమీద మరొకరు లంఘించే శత్రువుల్లా గర్జనల్లాంటి అరుపులు!

ఆమె అందాలన్నీ భక్షించాలన్న తపనతో అందినకాడల్లా గట్టిగా కొరుకుతున్నారు మృగాల్లా.

ఆమెపెట్టీకోట్ మరొకడులాగబోయాడు. ముడిగట్టిగా ఉండడంతో అదిరాలేదు. సానుభూతి నిండిన కళ్లతో ఆమే ఆ అడ్డం కూడా తొలగించేసింది.

నగ్నంగా, పాలరాతి విగ్రహంలా ఉందామె.

ఆ నలుగుర్లో కుర్రకారు వగరు కామం బుసలు కొడుతుంది.

ఒకడైతే బనీనూ, ప్యాంటూ తీసిపారేశాడు.

"బంగారు బొమ్మ-పనసపండులా మొత్తమంతాగుంజే" అంటూ ఆమెను రెండుచేతుల్తో యెత్తుకెళ్లి బెడ్‌మీద పడుకోబెట్టాలనుకున్నాడు. కానీ ఆమె పదహారేళ్ల పిల్లకాదు. నలభైయ్యేళ్ల ప్రౌఢ.

ఇంకొకడు తన మీద యే ఆచ్ఛాదనా లేకుండా తీసిపారేశాడు. ఆమెను బెడ్‌మీదకు లాక్కెళ్లాడు.

నిషాయెక్కిన వాళ్లు... ఆమె కళ్లల్లోకి కసిగా చూసారు. కానీ ఆమె కళ్లల్లో కొండంత జాలి.

"మీరు ఒకేసారి నా అక్కుళ్లలోకి రండి. ఒకేసారి నా పాలు తాగితే పరవశంగా ఉంటుంది"

ఒంటిమీద యే ఆచ్ఛాదనాలేని వాళ్లు

ఆమెను చుట్టుముట్టారు, వాళ్లు కుపిడ్స్‌లా ఉన్నారు.

ఆమె తన మాతృత్వం సాక్షిగా పాలిండ్లు యిచ్చింది. పాలురాకపోయినా, శిశువుల్లా ఆమె పాలు తాగేందుకు అల్లలాడుతున్నారు అప్పుడే పుట్టిన పిల్లల్లా.

వాళ్ల దంతాలు ఆమె స్థనాల్ని గాయపరచ డం లేదు. మెత్తగా నాలుకతో పట్టి పాల కోసం కుమ్ముకునే చిరుకూనల్లా పాలు తాగేందుకు తహతహలాడుతున్నారు.

"చిన్ననాటి తీపిగురుతులు జ్ఞాపకం వస్తు న్నాయా?"

ఆ ప్రశ్నలో గల లోతైన అర్థం వాళ్ల మస్తిష్కా లను వికసింపజేసింది.

తక్కిన ఇద్దరూ ఆమె రెండుకాళ్లమధ్య ఆమె మానాన్ని చూస్తూ యేదో పొందాలన్న తహ తహ.

"మీరు శిశువులుగా, మీ అమ్మ మానం దగ్గర, ఆమె పేగుతెంచుకుని రక్తపు మరకల్తో, ఆ ఉమ్మనీటిలో ఇలాగే ఉన్నారు. ఇలాగే ఆమె రొమ్ముల్లోంచి ఊరిన తీయనిపాలని ఎలా తాగాలో నేర్పకుండానే అవలీలగా తాగారు కదూ?" అడిగిందామె లాలనగా.

వాళ్లు నలుగురూ అగ్నిశిఖరం నుంచి మంచులోయలోకి విసిరేయబడ్డట్టు అయిపో యారు ఆ మాటకి.

"అప్పట్లో మీ అమ్మ ఎలా మిమ్మల్ని కన్నదో, ఎలా పాలిచ్చిందో తెలుసుకునే జ్ఞానం లేని పసి కూనలుకదా? – మీ అమ్మ చూపించలేని సృష్టి రహస్యం నా దగ్గర చూడండి – ప్రతి జీవికి ఇదో అద్భుతం. అందుకోలేని అనుభూతి"

వాళ్ల తలలు తిరిగిపోయినట్టుంది.

ఆ మాటకి వాళ్లు కుంచించుకుపోయి ఎక్కడో కూరుకుపోతున్నారు.

రెండునిమిషాలు గడిచాయి.

వాళ్ల అంతరాల్లో శీతలం వ్యాపించ సాగిం ది.

మెల్లగా బెడ్ దిగబోతున్నారు.

"ఆగండి – ఈ అమ్మ వెచ్చని ఒడిలో ఒదిగి పడుకొని, మాతృహృదయం కోరుకునే మమతా నురాగాలు నన్నూ అనుభవించనీయండి. రండి బాబూ! – మీ అమ్మలాంటిదానినే కదా. 'బా బూ! నువ్వు నా పాలు తాగావు' అని గర్వంగా ప్రతి తల్లీ చెప్పుకోవాలనుకుంటుంది. ఓ బిడ్డకు పాలిచ్చిన ప్రతిక్షణం ఆమె జన్మకి సాఫల్యం కలిగిందని పరవశించిపోతుంది".

ఇప్పుడు ఆ నలుగురూ అమ్మ గర్భంలోంచి భూమ్మీదపడి అభ్యంగన స్నానం చేసిన శిశు వుల్లా స్వచ్ఛంగా ఉన్నారు.

గ్రీక్ మహాచిత్రకారుడెవరో గీచిన బొమ్మలా, ఆ బొమ్మలో ఆమె ఓ స్నిగ్ధ సౌందర్య నగ్న మాతృమూర్తిలా, వాళ్లు నలుగురూ ఆమె శిశు వుల్లా ఉన్నారు.


మాతృ గర్భకుహరమంటే మనిషికి అందని అవగాహన. దానికి అర్థం చాలా సమర్థవం తంగా చెప్పగలిగిందామె.

నిప్పులామండిన ఆ నలుగురూ నీళ్లు కారిపోయారు.

* * *

ఉదయం పది గంటలు.

ఓ అమృత హస్తం వాళ్లను మెత్తగా స్పృశిం చింది. ఆ స్పర్శలో ఉన్న ఆప్యాయత శవాల్లా




పడివున్న వాళ్లలో చైతన్యం తెచ్చింది. వాళ్ల గుండెల మీంచి ఓ తల్లి చేయిజారుతుంటే తమ తల్లే వచ్చి స్వాంతన చేకూర్చుతున్నట్టుంది.

**వాళ్ల పెదాల మీద 'అమ్మా' అనే పిలుపు** మెల్లగా వెన్నలా జారింది. జున్నులా మధురంగా ఉంది.

ఇంతకీ యెవరీ ప్రేమమూర్తి?

వాళ్లు ఆమె ముఖంలోకి తేరిపార చూసారు.

అది నిజమా, అబద్ధమా అన్నట్టు ఆ బెడ్స్ మీదున్న వాళ్లు ఒకరిముఖాల్లోకి మరొకరు చూసుకున్నారు.

గతించిన రాత్రి పిడుగై వాళ్ల నెత్తినపడినట్ట య్యింది. వాళ్లకి చిరుచెమట్లు పట్టాయి.

"యేంటయ్యా అలా కంగారు పడతారు? మా డాక్టర్ సురేష్ గారి భార్య. అంటే మీకు రాత్రి రెండు గంటలకి సూచర్స్ వేసి కట్టుకట్టారే – ఆయనే – మేడమ్ గారు కూడా డాక్టరే – డాక్టర్ క్రాంతి – ఇది వారి హాస్పిటలే" అంది నర్స్ వాళ్ల అయోమయపు చూపుల్ని గమనించి.

ఓ సముద్రం అమాంతంగా కొన్ని వందల మైళ్ల లోతుకంటా కూరుకుపోయినట్టూ, అందు **లో వాళ్లు** పడిపోయినట్టూ అనిపించిందా నలు గురికీ.

గతరాత్రి తాము కిడ్నాప్ చేసిందీ, నగ్న శరీరంతో ఆడుకున్నదీ డాక్టరయిన ఈమె తోనా?" భయంతో వణికిపోయారు.

"భయపడకండి. మీ అమ్మలాంటిదాన్ని. మీరు నా బిడ్డల్లాంటి వారు. తల్లి గర్భకుహర మంత గొప్పది ఈ సృష్టిలో మరేముంది? సర్వమానవాళీ అక్కడేకదా ఊపిరిపోసుకు నేది?"

ఆ నలుగురూ సిగ్గుతోచచ్చి, తలలు దించు కొని, ఆ మహాతల్లికి చేతులెత్తి నమస్కరించారు. క్షమించమంటూ, జీవితంలో ఇంకెప్పుడూ ఏ తప్పూ చేయబోమనుకుంటూ. ●